# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08
సంచిక : 6

**నేపథ్యం: ధ్యానస్థులైన మిమ్ముల చూసి - మనస్సు భ్రమియించే**

మార్గశిర పౌర్ణమి
15 డిసెంబర్ 2024

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ శ్రీ సాయి బాబా సాన్నిధ్యము సత్సంగంలో మాష్టారి ప్రవచనల వివరణ తో సద్గురు సాన్నిధము సద్వినియోగం చేసుకొనే మార్గదర్శనం చేస్తున్నారు. |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

యదంఘ్రి కమల ద్వంద్వం - ద్వంద్వ తాప నివారకం|
తారకం భవ సింధోశ్చ - తం గురుం ప్రణమామ్యహం||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 8 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 11 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 14 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**నిర్మలమైన మనస్సుతో భక్తులు - నీ ద్వారమునందు |**
**నిను పూజించి సేవించుటకై - నిలిచి యున్నారు ||**

**ధ్యానస్థులైన మిమ్ముల చూసి - మనస్సు భ్రమియించే |**
**మీ వచనాలను గ్రోలుటకై - మనస్సు తపియించే ||**

క్రిందటి E- మాగజైన్ లలో ఆరతి పాటలలోని మొదటి పంక్తుల వివరణగా "అంధకారము దరిచేరి - అజ్ఞానులైన మనను మోహింప చేయటం" , "యోగ మాయను వదిలిమ్చుటకై శక్తీ లేదయ్యా - చీకటిని పోగొట్టి మాకు దర్శన మీయి మయా" అని శరణాగతి చేయటం గూర్చిన వివరణను చూడవచ్చు. ఈ క్రింది వాక్యాలు "సద్గురు దర్శనం వల్ల దారిద్య రోగ నివారణ" జరిగినప్పుడు కలిగే అనుభవాల పరంపరను వివరిస్తాయి.


"ఆయనెంతో ప్రసన్నంగా నవ్వారు. ఆ నవ్వు చూడడానికి షిరిడిలో ఎన్ని సంవత్సరాలైనా వేచి ఉండవచ్చు. నేను పరవశించి వారినలా కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయాను. ఆయన ఈ రోజు భక్తులందరి పైన యోగ దృష్టి సారించారు. రోజంతా చెప్పలేని పారవస్యం తో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గడిచిపోయింది" అని ఖాపర్డే తన డైరీలో ఆయన శిరిడీ సాయిబాబా ను దర్శనం చేసుకున్న అనుభవం వ్రాసుకున్నాడు. **- శ్రీ సాయి సన్నిధి**


శ్రీ సాయిని దర్శించినప్పటి తన అనుభవం హేమద్పంత్ ఇలా వ్రాశాడు. "నేను శిరిడీలో దిగేటప్పటికీ తాత్యాసాహెబ్ నూల్కర్ మసీదు నుండి వచ్చి త్వరగా పదా! భక్తులతో కలిసి బాబా వాడా మలుపు వద్దకు వచ్చారు. ఆయన లెండికి వెళ్లకముందే పాద నమస్కారం చేసుకుందాం అన్నాడు. నేను త్వరగా బాబా ఉన్నచోటికి వెళ్లి ఆ మట్టిలోనే వారి పాదాలకు సాష్టాంగ నమస్కారం చేశాను. అప్పటి నా సంతోషానికి అవధులు లేవు. నానాసాహెబ్ చెప్పిన దానికంటే కూడా వారిలో ఎంతో ఎక్కువ గొప్పతనం కనిపించింది. వారి దర్శనమైనందుకు నా జన్మ ధన్యమైంది, అనిపించింది. వారిని చూస్తూనే నా కన్నులు చెమ్మగిల్లాయి. ఆకలి దప్పులు అదృశ్యమయ్యాయి. నా జ్ఞానేంద్రియాలు స్థిరంగా నిలబడిపోయాయి. సాయి పాదాలు తాకిన మీదట నాకు కలిగిన అనుభూతి నా జీవితమంతటిలో మహాభాగ్యం. అప్పటి నుండి నాకు కొత్త జీవితం ప్రారంభమైంది. నా మనసులో సందేహాలన్నీ నశించాయి. అవధులు లేని ఆనందం కట్టలు తెంచుకున్నది. సాయి సన్నిధి మన మనసు యొక్క స్థితిని మార్చి వేస్తుంది. గత జీవిత స్థితులు అంతరించిపోయి ఇంద్రియ విషయాలపట్ల క్రమంగా వైరాగ్యం ఉదయిస్తుంది. కేవలం వారి దర్శనం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

వలననే నేను ఎంతో పవిత్రుడనయ్యాను. సాయిరూపంతో మనస్సు నింపుకుంటే ఈ సృష్టి యావత్తు సాయి రూపంగా గోచరిస్తుంది. ఆ తర్వాత "సద్గురువు" అన్న మాట తలుపుకు రాగానే శ్రీ సాయి యే స్ఫురిస్తారు. ఊదీ మన నొసటన పెట్టి ఆశీర్వచరంగా తమ చేయి మన తలపై పెట్టి ఆశీర్వదించినట్లు దర్శనమిస్తారు." **- శ్రీ సాయి లీలామృతం**

ధ్యానస్తులైన సద్గురు దర్శనం తో - మనస్సు సర్వ భ్రమలనుండి ఎలా బయట పడి సద్గురు స్మరణలో లీనం అయి సద్గురు రూపంగా సర్వము దర్శనం అవుతుందో ఈ పై అనుభూతి తెలుపుతుంది.

**అయితే మన నిత్య దైనందిక జీవనం లోని అనేక వ్యవహారాలతో తలమునకలయ్యే మనకు ఇట్టి "నిర్మల మనస్సు", "సద్గురు వచనాలను గ్రోలే" భాగ్యము కలుగుట ఎట్లు? సద్గురు సేవ గా విధి నిర్వహణ, శరణాగతి తో ఆర్జించే పుణ్యము, సత్కర్మలు అని "ధ్యాన యోగ సర్వస్వము", "నాకు తెలిసిన మాష్టారు" మొ|| గ్రంధాలలో శ్రీ మాష్టారి ఉవాచ.**

శ్రీ భరద్వాజ మాష్టారు వ్రాసిన శ్రీ సాయి లీలామృతం "దైవం మానుష రూపేణ" అను అధ్యాయంలోని ఈ క్రింది పంక్తులలో అట్టి అనుభవాలను గుర్తించగలము.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

"దైవం ఎప్పుడు అవతరించినా ఆ రూపం ఎంతో విలక్షణంగా ఉంటుంది. శ్రీ రాముని రూపము పురుషులను కూడా సమ్మోహన పరిచేదట. శ్రీకృష్ణుని చూచి సర్వజీవులు తమను తామే మరిచేవట. దత్తావతారమైన సాయి రూపం కూడా అలానే ఉండేదిట. ఆయనను సగుణ్ మేరు నాయక్ కన్నార్పకుండా చూస్తుంటే, సాయి "పిచ్చివానిలా అలా చూస్తావేమీ?" అనేవారు. దేని మీదా నిలవని మనస్సు సద్గురువు మీద నిలుస్తుంది. అదే ధ్యానం. అంటే వారు మనస్సును, చిత్తాన్ని, అంటే ఇతర ఆలోచనలు హరిస్తారు. సాయికి తమ గురువు దగ్గర అలానే జరిగిందట.

దీనజనోద్ధరణ కొరకు, భక్త సంరక్షణ కొరకు, ముముక్షువులకు మార్గం చూపడానికి ఆ పరమాత్మ మన మధ్య సద్గురువుగా అవతరిస్తారు. అట్టి సద్గురువులలో శాస్త్రాలలో నిర్దేశించబడిన సర్వవ్యాపకత్వం, సర్వసమర్ధత, సర్వజ్ఞత్వాలు సంపూర్ణముగా ప్రకటమవుతాయి. అలా ప్రకటమయినవారే అవధూత శ్రీ వెంకయ్యస్వామివారు, శిరిడీ సాయిబాబా, రమణ మహర్షి మొ|| వారు. అటువంటి మహనీయుల దర్శన భాగ్యం కలగాలంటే వారు మన నుండి కోరిన మన మనస్సు, కాలము, కృతజ్ఞతా సమర్పించాలి. అందువలన కనీసం మనము కాలము సమర్పిస్తుంటే మన మనస్సును ఆయన తీసుకుంటారు. అందువలన మన కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండి, మన జీవితాలను సార్ధకం చేసేలా నడిపించటానికి



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధగ్గాస్వామి

అనేక సద్గురు రూపాలలో తనను తాను దత్తం చేసుకొన్న శ్రీ దత్తుడి పుట్టిన రోజైన ఈ దత్త జయంతి రోజున, మన ప్రయత్నంగా ఆయనకు మన 24 గంటల కాలంలో కొంత సమయం ప్రతిరోజూ నిర్దిష్ట సమయంలో సమర్పించటానికి మనం అందరూ సంకల్పం చేద్దాము!

**జై శ్రీ గురు దత్త**

## భక్తుల అనుభవాలు

### ఓం నారాయణ - ఆది నారాయణ

శ్రీ భరద్వాజ మాష్టారిని దర్శించిన తరువాత శ్రీ సుబ్బరామయ్య సార్ పొందిన ఆనందం, వారి సన్నిధి ప్రభావం శ్రీ సార్ ను వారం, వారం మాష్టారిని దర్శించుకొనేలా చేసింది.

అలానే గొలగమూడిలో శ్రీ సార్ సన్నిధి కూడా వారం వారం ఒక పండుగలా వుండేది. సాయి, లక్ష్మక్క, వేణు గోపాల్ గారు, జగదీశ్ గారు, శేషు కృష్ణ, శ్రీరామకృష్ణ బట్టు మొ || మద్రాసు నుండి, ప్రసాదు, శివ, నగేష్, రవి, ఫణి మొ || వారు బెంగళూరు నుండి, వెంకటేశ్వర రావు, ప్రతాప్ మొ || వారు హైదరాబాద్ నుండి, కిషోర్, సురేష్, రామకృష్ణ, శివ శంకరయ్య, కార్తీక్, శివ రత్నం, సునీతా మొ || వారు గొలగమూడి చుట్టు ప్రక్కల నుండి పంచదార చుట్టూ చేరే చీమల వలె శ్రీ సార్ సన్నిధికై తహతహలాడుతూ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

దర్శించకుండా ఉండలేకుండేవారు. శ్రీ సార్ లో ప్రస్ఫుటంగా కనిపించే శరణాగతి, నిరాడంబరత, సద్గురు సేవ, నిష్కామ కర్మ, సత్సంగం అన్నింటికీ మించి వారి సన్నిధిలో లభ్యమయ్యే ప్రేమ, వాత్సల్యము, ఊరట శ్రీ సార్ దర్శనానికి వేచి ఉండేలా, శ్రీ సార్ సాంగత్యంలో "శ్రీ వెంకయ్య స్వామి, భరద్వాజ మాస్టారు, శ్రీ సాయినాధుల త్రివేణి సంగమంలో మునకలేసిన ఆనందం" మిగతా ప్రాపంచిక విషయాలను సద్గురు సన్నిధిలో మరిపించి ఆనందంలో ఓలలాడించేది. అంతేగాకుండా ఆ ఆనందం కోసం మిగిలిన సమయాలలో కూడా సద్గురు స్మరణే శరణ్యమని ఆ స్మరణనే కొనసాగించేలా చేసేది ఆ సద్గురుని దర్శనము, ఆయన చూపు, ఆయన నవ్వు, ఆయన ప్రేమ, ఆయన వచనాలు!

దీనికి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధి నుంచి ఒక సారూప్యత (అవధూత లీల, 82 పేజీ, ఆపద్బాంధవుడు):

బుజ్జయ్య అనేక కోర్టు వ్యవహారాలలో కలత చెంది శ్రీ స్వామి వారి దగ్గరకొచ్చి అల్లంత దూరాన నిలుచున్నాడు. **'మనసులో ఏమి పెట్టుకోవద్దు. నీవు చక్కా ఇంటికిపో, అన్నీ నేను చూచుకుంటాను'** అని అభయమిచ్చారు శ్రీ స్వామివారు. వారన్నట్లే బుజ్జయ్యకు సర్వ చిక్కులు తొలగి పోయాయి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధర్గాస్వామి

**బట్టు శ్రీరామకృష్ణ అనుభవాలు:**

ఒకసారి బట్టు శ్రీరామకృష్ణ షేర్ మార్కెట్ల గురించి, వాటి లాభనష్టాల గురించి ఆలోచనలతో వచ్చి సార్ దగ్గర ప్రస్తావించినపుడు, “అవన్నీ మనకెందుకయ్యా” అన్న ఒక్క మాటతో ఆ పిచ్చి మొత్తం ఒక్కసారిగా పోగొట్టారు.

బట్టుకి నుదుటి మీద కుడి ప్రక్కన ఒక పెద్ద బొప్పి కట్టి చూడటానికి కొంచెం అందవికారంగా ఉండేది. ఇంట్లో వాళ్లు ఎంత చెప్పినా దాని వల్ల నొప్పి లేదు కనుక అతను డాక్టరు వద్దకు పోలేదు. కానీ అపార కరుణామయులైన శ్రీ సార్ ఆ బొప్పి గురించి 2-3 సార్లు ప్రస్తావించి ఆపరేషన్ చేయించుకోమన్నారు. దాంతో ఆపరేషన్ చేయించుకుని ఆ అందవికారాన్ని పోగొట్టుకున్నాడు.

ఒకసారి శ్రీ సార్ సన్నిధిలో ఎటువంటి ఆలోచనలు లేకుండా కేవలం ధ్యాస అంతా సార్ పాదాల మీద ఉంచి నామ స్మరణ చేస్తున్న బట్టుని చూసి “నీకు ఏమి కావాలి?” అని ప్రసాద్ చేత అడిగించి మరీ అతనికి మూడు కోరికలు అనుగ్రహించారు ఆ ప్రేమ మూర్తి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

30-7-2005

- సంపూర్ణ శరణాగతి చేయడం మన వంతు. మనలో అవసరమైనవి చేసేది, చేయించేది ఆయన వంతు!
- నిష్కామ కర్మ : సొంత పనైనా, ప్రక్క వారి పని అయినా ఫలితం ఏమైనా సంతోషించక, బాధపడక తెడ్డు వలే ఉండాలి.
- ప్లాన్ ఫలితం రావాలని ఆశించి వేయాలి. ఫలితం ఏమైనా ప్లాన్ సరిగ్గా వేయలేదే, వేసాము అని తలవకుండా మన కర్మ వర్కౌట్ అయిందని భావిస్తూ అలా ప్లాన్ వేయించడం కూడా ఆయనే చేశాడు (అని ఉండాలి). స్వామి సమర్థుడు కదా!
- మాస్టారు రచించిన సాయి లీలామృతానికి ఒక సంస్కృతం లెక్చరర్ ఎడిటింగ్ చేసి కఠిన పదాలు పెట్టారు. 200 పేజీలు ప్రింట్ అయిన తర్వాత అవి చూసిన మాస్టారు ఒప్పుకోకుండా అవన్నీ పారేశారు.

31-7-2005

- స్వామి ఏదన్నా మాటంటే అది తప్పకుండా జరిగి తీరుతుంది.

- తీవ్ర ప్రయత్నం చేయాలి. మాధవదాసు జీవిత చరిత్ర ఒక ఎగ్జాంపుల్.
- గురువు మాటకి ఎదురు చెప్పకూడదు. తు.చ. తప్పక దాని కోసం ప్రయత్నం చేయాలి. సినిమా చూడటం ఎక్స్ట్రా అన్నీ తప్పే!
- అంతయు మన మంచినకే!
- శరణాగతి నోటితో చెప్పినా ఆచరణలో చూపించాలి.

7-Aug-2005


- మన యొక్క ధ్యేయం మనసును కంట్రోల్ చేయటమే!
- ఫ్యూచర్ (భవిష్యత్తు) గురించి, పాస్ట్ (గతం) గురించి ఆలోచించకూడదు.
- జర్నీలో ఉన్నప్పుడు, ఇంట్లో ఉన్నప్పుడు మనసు ఎక్కడికి వెళ్తుందో కనిపెట్టాలి.
- మనము ఒక విధంగా ప్రయత్నం చేస్తే ఆయన 50 లేదా 100 రకాలుగా సహాయం చేస్తుంటాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

20-Aug-2005


- ఆఫీస్ కి వెళ్లేముందర ఒక ఐదు నిమిషాలు తీవ్ర నామస్మరణ చేయమని చెప్పారు.
- ఏదన్నా నిర్ణయం తీసుకోవాలంటే ఇష్టాయిష్టాలు లేకుండా మాస్టర్ గారు చేసి చూపిన నాలుగు పద్ధతులు పాటించాలి
    a. దీక్ష - పారాయణ
    b. చీట్లు పెట్టడం
    c. ఎవరన్నా మనిషి ద్వారా చెప్పించడం
    d. పుస్తకంలో random గా పేజీ తీయటం
- అంతా మన మంచికే, అన్నీ స్వామి మంచికే చేస్తాడు అని గుర్తుంటే ఇక స్వామిని ఏమీ అడగనక్కర్లేదు.
- నామస్మరణ బాగా చేయాలి.
- మనసులో ఆలోచన లేకుండా ఉంటే ఎలా ఉంటుంది అని ప్రశ్న వేసిన దానికి “మనసు అనేది లేదు, ఆలోచనలను మనం మనసుగా రూపకల్పన చేస్తాము” అని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

08-09-2005 న లక్ష్మక్క గారికి, సాయి కి: ఇంద్రియలోలత లేకుండా శరీర అవసరాలను తీరుస్తుండాలి.

గొలగమూడి, 8-9-2005

పూజ్య గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్కగారికి, చి॥ సాయికి శ్రీస్వామి వారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం.

శ్రీ మాష్టరు గారు చెప్పిన మాటలు ఒక్కొక్కటి గుర్తించి వాటియొక్క అర్థం ఎంత లోతుగా గొప్పగా ఉందో మనసుకు అందే కొద్దీ వారిపై గౌరవభావం ఎంతగానో పెరుగుతుంది. **నాకు ధ్యానం చేసే విధానం చెప్పండి** అంటే దానితో ఇప్పుడు నీకేం పని అన్నారు. అదేంటి సార్ అందరికీ చెపుతున్నారు కదా అంటే వాళ్ళంతా గజస్నానం చేస్తారు నీవూ చేస్తావా? అన్నారు. గజ స్నానమంటే ఏనుగు స్నానమని వివరించారు. ఈ విషయాన్ని భగవద్గీత లో ఒక శ్లోకం వర్ణిస్తుంది .

**రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్|**
**ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి.॥2-62శ్లో॥**

**రాగమూ, ద్వేషము, అసూయ, మదమాత్సర్యంబులు ఆదిగా గల సర్వ అంతః శత్రువులు వదిలి, ఇంద్రియములు విషయముల వెంట పరుగిడకుండా ఉన్నప్పుడు ఆత్మజ్ఞానము కలిగి ప్రసాదము లభించును.**


శ్రమతో సేవ - సేవతో కైవల్యం
వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గనుక మనం ధ్యానం చేయడం ముఖ్యముకాదు. రాగ ద్వేషములు (లేకుండుటం), ఇంద్రియ నిగ్రహమే మన ధ్యేయము కావాలి. **రాగద్వేషములు లేక ఇంద్రియ నిగ్రహము గల్గినపుడు స్వతస్సిద్ధము గానే మనస్సు ధ్యానస్థమగును.** మన ప్రయత్నమే ఉండదు. **జరిగే నాటకాన్ని మనం సాక్షిగా చూస్తుండటమే. నాటకంతో తాదాత్మ్యం చెంది రాగాద్వేషాల వలయంలో చిక్కరాదు**.

శరీరం అనే బండికి కావలసిన ఇంధనము సప్లై చేయకుండా ఉంటే శరీరము సరిగా పని చేయదు. దానివల్ల కొన్ని క్రొత్త సమస్యలు వస్తాయి. అందుకే ఆధ్యాత్మిక సాధన కత్తి మీద సాము  అన్నారు. **ఇంద్రియలోలత లేకుండా శరీర అవసరాలను తీరుస్తుండాలి. ఏమరుపాటులేకుండా ఆ దివ్యపురుషుని స్మరణతో వారికి సమర్పించబడిన ప్రసాదాన్ని స్వీకరిస్తూ –ఋణానుబంధాలు, కర్తవ్యాలు తీరుస్తుంటే గట్టెక్కగలుగుతాము.**

శ్రీస్వామివారి ఆశీస్సులుండాలని ప్రార్థిస్తూ,

పె.సు.


**-------- సద్గురు దేవా శరణం శరణం --------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## 30-12-2003 న K. ప్రభాకర్ గారికి : శ్రీ స్వామి పూజ, సేవ, ఆహార నియమం, ప్రార్ధన, సాధన ఎలా చేయాలి ?

గొలగమూడి, 30-12-2003

పూజ్య గురుబంధువులైన K. ప్రభాకర్ గారికి మీ మిత్రుడు పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

**ధ్యానమంటే కూర్చొని కళ్ళు మూసుకోవడమని భ్రమ పడకండి. కళ్ళు తెరుచుకుని అందరి నడుమ ఉండి చైతన్యం చేసే క్రీడ చూడడం అలవాటు చేయండి. అదే ధ్యానం.** మిగిలినదంతా గజస్నానం. ఏనుగు నదిలో శుభ్రంగా మునిగి గట్టుకు వచ్చి తన తొండముతో తన శరీరమంతా ఇసుక చల్లుకుంటుంది. అలాగే ధ్యానం చేసి బయటకు రాగానే రాగ ద్వేషాలు, ఆశ ఇంకెన్నో వాటికి మన మనసులో స్థానం రానీయకూడదు.

నమస్కారములతో

పెసల సుబ్బరామయ్య


**-------- సద్గురు దేవా శరణం శరణం --------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీమతి లక్ష్మి గారికి : విజయదశమి న శ్రీ సార్ ధ్యానం లో సంభాషణ - మాష్టర్ సత్సంగం చేయించడం

గొలగమూడి

అమ్మా! ఈ రోజు విజయదశమి, శ్రీ మాష్టారుగారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు. రోజు కంటే పదినిమిషాలు ముందుగానే ధ్యానానికి కూర్చున్నాను.

ఎంత చిత్రమో చూడండి, నిత్యం ధ్యానంలో మాష్టారి రూపాన్ని ధారణ చేస్తూ హాయిగా కూర్చునే వాణ్ణి. ఈ రోజు నాకు తెలియకుండానే సాయి రూపం ధారణ చేస్తూ కూర్చున్నాను. పది నిమిషాల తరువాత "ఈ రోజు విజయదశమి, బాబా సమాధి పొందిన పుణ్యదినం. నాకు తెలియకుండా ఆ మహనీయమూర్తి రూపాన్ని ధ్యానించేటట్లు చేశారు" అని తెలిసింది. **అన్ని నదులు కలిసేది సముద్రమే అయినా, ఆ మహనీయులు మాత్రం మన భావనా స్థితిని బట్టి అనుగ్రహిస్తున్నారని ఋజువు చేస్తున్నారు.**
**ధ్యానంలో మాష్టారు,** వారి సంభాషణ రీల్ తిరిగొచ్చింది.


మా గ్రామంలో రామ **మందిరంలో సత్సంగం చేయమని పదే పదే చెబుతున్నారు.** సార్ నాకు పుస్తక జ్ఞానం లేదు. దానికి తోడు తెలిసింది ఆచరించలేను. సత్సంగం చేయలేనుసార్, అంటే వారన్నారు. "ఆచరించగలిగితే సత్సంగం ఎందుకు? అందరినీ అనుగ్రహించడమే. అలా అనుగ్రహించేందుకు ఆచరణ, ఆచరణ కొరకు సత్సంగం ఎంతో అవసరం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నీవు ఒక్కడివే పారాయణ చేసేటప్పటి కంటే పదిమంది ఎదుట బాబా లీలలు చెప్పుకునేటప్పుడు నీ హృదయానికి నీవే ఘాటుగా సుత్తి దెబ్బ కొట్టుకోవడం జరుగుతుంది. గనుక మనకు ఆచరణ కుదరాలంటే సత్సంగం చచ్చిన దాకా చేయవలసిందే."

అందరూ అంతేనా సార్ ? అని అనక ముందే మాష్టారు అందుకున్నారు.

"శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ స్వామి సమర్ధులతో మనం పోల్చుకోకూడదు. నేను చేస్తున్నది కూడా అదే. విద్యానగర్ రాగానే బాబాను ప్రార్ధించింది సత్సంగం కొరకే. ఒక్కడవే పారాయణ చేస్తుంటే అంత తీవ్రంగా దెబ్బ తగలదు. దెబ్బ తీవ్రంగా తగలనిదే మన సంస్కారాలు మారవు."

**"ఇక పుస్తక జ్ఞానం లేదంటావా - అది నీవు ఎన్ని పుస్తకాలు చదివినా రాదు. సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది. సత్సంగం చేసి చూస్తే నీకే తెలుస్తుంది అన్నారు." అది అక్షరాల నిజం.** ఈ సంభాషణంతా పూర్తయినదాకా అదే ధ్యానం అయింది. అయితే రోజు కంటే తీవ్రంగా, అప్రయత్నంగా మాష్టారుతో మానసికంగా సంభాషించ గలగడం ఈ విజయదశమికి ఒక గొప్ప కానుక నాకు దొరికినట్లుంది.


**"శ్రీ సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది"** ఇది నూటికి నూరుపాళ్ళు సత్యం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గుడ్డిగా మనం వారి మాట పాటించడమొక్కటే కర్తవ్యం. వారి మాట వినకుండా నేనెన్ని నెలలు వృధా చేశానో (అంటే సత్సంగం చేయలేదు).

"మీరున్న చోట సత్సంగం చేయండి నాకు లక్షలిచ్చినట్లు" అన్న మాష్టారు గారి వాక్యం ఆచరించ బట్టే.

1. ఆయాసం బాధనుండి బయట పడ్డాను

2. చీకు చింతా లేకుండా తృప్తి గా ఉండగలుగు తున్నాను.

ఈ విజయదశమి సందర్భంగా శ్రీ మాష్టారు గారిని ఈ లెటరు వ్రాస్తూ మరికొంత సేపు తలచు కోగలుగుచున్నాను. మీ కాలం వ్యర్ధం చేశానేమో క్షమించండి.

నమస్తే

పె. సుబ్బరామయ్య

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**

**26-08-1999 న రాజ కుమార్ కి : ధ్యానము - జీవిత కళ - శరణాగతి ల అవగాహనపై**

గొలగమూడి, 26-08-1999

Dear Raja! Blessings!


నీవిచ్చిన పాంప్లేట్ చదివాను. సిద్ధ సమాధియోగ S. S. Y. ఇందులో ధ్యానము, ప్రాణాయామము నేర్పుతామని ఉంది. ధ్యానము చేసినందు వల్ల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధుగ్గాస్వామి

నష్టం లేదు. ధ్యానానికి ఏ పద్ధతైనా పరవాలేదు. ఆలోచనా ప్రవంతిని అరికట్టడమే అందులో ముఖ్యసూత్రం. ఏ పద్ధతిలో అరికట్టాలనేది ముఖ్యం కాదు. కానీ ప్రాణాయామము పూజ్యశ్రీ మాస్టారు పద్ధతికి విరుద్ధము. అసలు ప్రాణాయామాన్ని చేయవద్దని కూడా చెప్పేవారు. ప్రాణాయామాన్ని గురు సన్నిధిలో అభ్యసించి ఆరితేరిన ఆరూఢులైన వారే దాన్ని ఇతరులకు నేర్పు సమర్థులు, అలాంటి వారు చాలా అరుదు. ఈ కలికాలంలో 'అందరూ గురువులై పోతున్నారు' అనేవారు. శ్వాస ద్వారా ఆలోచనలు క్రమపరచడం (వల్ల) ఆలోచనలు క్రమపడితే శ్వాస క్రమపడుతుంది. శ్వాస ద్వారా ఆలోచనలు క్రమపరచడం (అంటే) ప్రాణాయామం అభ్యసించడం. అది అపాయమని చెప్పేవారు గనుక దాని మీదకు నా మనసెప్పుడూ పోలేదు.


ధ్యానం నేర్పుతారు అని చెప్పారు. ధ్యానానికి అడ్డు వచ్చే వివేకవిచారాలను తొలగించుకొనకపోతే ఎన్నాళ్ళయినా ధ్యానాన్ని అభ్యసిస్తూ ఉండవలసిందే. ఇష్టాయిష్టాలు లేకుండా జీవించ గలగడం అనే జీవిత కళ అభ్యసిస్తే ధ్యానం చాలా సులభంగా కుదురుతుంది. కావాలి అనే కోరికలన్నీ వదిలేసి నన్ను సంపూర్ణంగా శరణు జొచ్చావంటే నీ భాధ్యతలన్నీ నేను మోస్తాను అన్న బాబా హామీ ఎంత గొప్పదో చెప్పలేను. ప్రతినిత్యం మూడు పూటలా తినేటప్పుడు విధిగా నామజపం చేయలేని మనకు ధ్యానాన్ని అభ్యసిస్తేనే శాంతి శిఖరాలు ఎక్కుతామనేది భ్రాంతి మాత్రమే. జీవితకళ తెలిసి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అభ్యసించాలి. కావాలి అనే కోరిక కూకటి వేళ్ళతో పెకలిస్తే అదే సర్వస్యశరణాగతి. అప్పుడు ఎవరూ నేర్పించనక్కర లేకుండా మనసు ధ్యానస్తమవుతుంది. ఈ కరపత్రం మంచిది కాదు అని నీవు ప్రచారం చేయవద్దు, అభిరుచిగల వారిని నేర్చుకోనివ్వు. మనకు నష్టమేముంది. సలహా అడిగిన వారికి చెప్పు. అంతేగాని మనంగా ఎవ్వరికీ చెప్పకూడదు. “సాయి కృప” పంపుతున్నాను. బాగా చదివి ఆనందించు. వారిని శరణు పొందగలగడమెంత గొప్ప ఆనందదాయకమైన విషయమో, మన అదృష్టమెంత గొప్పదో ఆనందించు. నీవు లెటరు వ్రాస్తే నేను వ్రాయగలను. ఏ ప్రశ్నలేకుండా నేను ఏమీ వ్రాయలేను. అందరికీ నమస్కారములు తెలుపు. లక్ష్మక్క గారికి లెటరు వ్రాస్తాను.

సాయికృప జిరాక్స్ తీసి పంపడము ఆలస్యమవుతుంది.

పె. సుబ్బరామయ్య,

ఆశీస్సులతో


**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## 21-04-2000 సాయి శివకి : ఆసనాలు మానసిక విశ్రాంతి-సాయి సేవ-శ్రద్ధ

గొలగమూడి

21-04-2000

చిరంజీవి శివ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగ చేయవలనని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.


నీ letter చేరింది. శ్రీ మాస్టారు గారు ఆసనాలు, ఆటలు ఆడడం వయస్సులో ఉండే వారికి మంచిదని చెప్పేవారు. నన్ను కూడా ఆసనాలు నేర్చుకొని వేయమని చెప్పారు. కొన్ని సంవత్సరాలు వేసాను. ఒక రోజు మాష్టారి తండ్రి గారైన శ్రీ అనంతాచార్యులు వారికి ఆసనాలు వేసి చూపించు. తప్పులుంటే చెబుతారు అన్నారు. అలాగే చూపించాను. తప్పులేమీ లేవని చెప్పారు. మాష్టారుగారితో పరిచయం కానప్పుడు వాలీబాల్, బాడ్మింటన్ ఉదయం, సాయంత్రం ఆడేవాడిని. ఇక రెండో ప్రపంచమే లేదు. మాష్టారితో పరిచయమయ్యాక ఆటలు బొత్తిగా మానేసి నిత్యం 15 నిమిషాలు ఆసనాలు మాత్రం వేసేది. నాకెప్పుడూ మోకాళ్ల నొప్పులుండేవి. ఆసనాలు వేయకుంటే కుంటవలసి వచ్చేది. ఏమీ కుంటుతున్నావని అడిగే ప్రతి వారికి చెప్పవలసి వచ్చేది. అందుకని ఆసనాలు వేస్తే కుంటే పని ఉండదు. కొద్దిగా నొప్పి ఉండేది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ స్వామి వారితో పరిచయమయ్యాక వారు చెప్పిన ఆహారనియమాల వలన మోకాళ్ళ నొప్పులు ఇప్పటికి కూడా లేవు. గనుక ఆసనాలు వేయడం లేదు. **ఆటలు - మానసిక విశ్రాంతి, శరీర ఆరోగ్యమునకు అవసరం.** ఒక అరగంట ఆట, అరగంట స్నానం, పూజ. ఆటలు కష్టమైతే రోజు 15 నిమిషాలు ఆసనాలు వేస్తుండు. ఆసనాలకు చార్టులు అమ్ముతారు. ఎవరైనా తెలిసినవారు, ఒకటి రెండు రోజులు నేర్పితే సరి.

ప్రాణాయామం మాత్రం చేయవద్దు అని మాస్టారు చెప్పేవారు. ఆరితేరిన గురు సన్నిధిలోనే చేయాలట. గనుక నేను దాని జోలికి పోలేదు.

ఏ భావం పెట్టుకొని చదవాలి. Result ఏ భావంతో ఆహ్వానించాలి అని అడిగావు.


మనకు చదువుకునే అవకాశం ఇచ్చి చదువుకొని ఆ విద్య ద్వారా నన్ను సేవించు అని బాబా చెబుతున్నారు. గనుక ఈ చదువుకొనడం బాబా సేవ అనే భావం గట్టిగా ఉండాలి. ఆయనకు పూలు వేయడం స్తోత్రాలు చదవడమే ఆయన సేవ కాదు. మనం చేసే పని ద్వారా మనం ఆయనను మెప్పించాలి. వారు మెచ్చుకునేటట్లుగా మనం మన పని చేస్తుండాలి. **చదువుకోవడం అనేది ఆయన సేవ అనేది ధృఢంగా నాటుకోవాలి. నాకు పాఠాలు సరిగా తెలియకుంటే నేను విద్యార్థులకు చెప్పడం గూడా అంత మాత్రమే ఉంటుంది. అట్లే మీ మీ సబ్జెక్టులలో గూడా మీరు నిష్ణాతులై ఉండనిదే భవిష్యత్తులో మీరు మీ ధర్మం top గా నిర్వహించలేరు. మనకు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**భగవంతుడు ఇచ్చిన పని క్షుణ్ణంగా చేయడమే ఆయన నిజంగా మన నుండి కోరే దక్షిణ**. కాలము, మనసు ఆయనకివ్వడమంటే ఏమిటి? సాయి, సాయి అంటూ నిరంతరం కూర్చొనే ఇంజినీరు ఎందుకు పనికొస్తాడు. **పని చక్కగా చేయలేని ఇంజినీరు ఎన్ని పూల మాలలు సాయి కిచ్చినా ఆయన సంతోషిస్తారా!** What do you mean by negligence of duty bloody idiot అన్నారు శ్రీ స్వామివారు. గనుక మనం చదివే చదువే ఆయన సేవ కాబట్టి చదువులో immerse కావడమే ఆయన కోరేది. చదువులో మునిగిన వాడు అంటే ఆయన పనిలో మునిగిన వాడని అర్థం. అట్టివాడు పని చేస్తుంటే పనిలో నిమగ్నమవుతాడు గాని సాయి సాయి అని సాయిని ధ్యానించలేడు. సంపూర్ణంగా పనిలో నిమగ్నమై చేయడమే క్షుణ్ణంగా బాబా సేవ చేయడమని భావిస్తే మన దోషం లేకుండా top rank కోసం క్షుణ్ణంగా శ్రమించాలి. ఫలితం సాయి ఇష్టం. ఇక ఫలిత మెట్లున్నా పొంగుకృంగులు లేకుండా సాగాలి.


చదివేటప్పుడు top గా చదవడమే మన భావన. ఫలితాలను గూర్చి ఆశించకుండా ఉండాలి. పరీక్షలలో ఎక్కువ మార్కులు వస్తే, వాడే మంచి మేధావి కాలేడు. తక్కువ వస్తే పనికి రాని వాడు కాదు. కష్టించి పని చేసే సామర్థ్యముంటేనే సాయి మెచ్చుకుంటారు. గనుక చదువులో లోసుగు లేకుండా మాస్టర్ చేస్తూ ఉండు. Future లో అయ్యో ఇది తెలుసుకోకుండానే పాసయి పోయామే అని చింతిచకుండా ఉండేట్లు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దద్గాస్వామి

చదవాలి. ప్రస్తుత పరీక్షలతో పాటు ఏ ఏ విషయాలు తెలుసుకుంటే future లో ఉపయోగపడతాయో అవి కూడా master చేయాలి.

అన్నీ ఆ సాయినాధుడే చేయిస్తాడు. **రోజు minimum 10 లేక 15 నిమిషాలు పూజ ఏ మారకుండా చేస్తూ ఇదంతా నీ సేవే బాబా. నీ సేవ నేను క్షుణ్ణంగా నీవు మెచ్చుకొనేటట్లు చేసేటట్లు చేయి అని ప్రార్థిస్తుండు. సర్వం వారే చూస్తుంటారు. ఇంతకు ముందు వ్రాసినట్లు కాక దృష్టి, బక ధ్యానం, మితాహారం, జీర్ణ వస్త్రం పాటిస్తుండు. సర్వం సాయి సమకూరుస్తారు.**

ఆశీస్సులతో, పె. సుబ్బరామయ్య


చివరగా ఒక మాట వ్రాసావు. ఒక్కొక్కప్పుడు మనసు సాయి మీద ఉంటుంది. మరొకప్పుడు ఎక్కడో ఉంటుంది అని వ్రాసావు. నిజమే అనేక వేల కోట్ల జన్మల నుండి సంప్రాప్తమైనదే మన మెదడు. దానిని తన కోతి గంతుల నుండి అరికట్టడం చాలా కష్టమే. అయితే వీలు కానిది మాత్రం కాదు. దానినే బాబా శ్రద్ధ, సబూరి అన్నారు. **అసలీ మనసు యొక్క చంచల స్వభావాన్ని అరికట్టాలి అనే శ్రద్ధ ఉండాలట మాస్టారు చెబుతారు. "శ్రద్ధ అనేది అనుక్షణము ఉండవలసిన జాగ్రత్త అంటారు".** మనసులో ఇతర ఆలోచనలు వస్తే అది మానసిక వ్యభిచారమని భావించాలట. చేయవలసిన యోచన గాక మనస్సు దానంతట అది ఎక్కడకో వెళ్లి ఆలోచించటమే వ్యభిచారం అన్నారు. శ్రద్ధ అనే దాన్ని బాబాకు సమర్పించడమంటే చాలా గొప్ప విషయం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

మనసును ఎప్పుడు కూడా ఖాళీగా వదలకూడదు. నిరంతరం పనిలో నిమగ్నం చేయమంటారు. **పనిలేని మనసే సర్వ అనర్థాలకు మూలమంటారు.** పనిచేస్తూ మనసు మాత్రం పిచ్చిగా యోచిస్తుంటుంది అది తప్పు. మనసు పనిలో నిమగ్నమవాలట. దానిని త్రికరణ శుద్ధి అన్నారు. (1) శరీరంతో పని చేయడం (2) నోటితో దైవ నామం చెప్పడం (3) మనస్సుతో ఆ పని ఎలా చేయాలో యోచిస్తుండడం. వేరే తలంపు రాకూడదు.

**పనిలేనప్పుడు విశ్రాంతి కోరినప్పుడు "ఈ చూడబడే దంతా కలసి నేను" అన్న బాబా వాక్యాన్ని విశ్లేషిస్తుండు.** మంచి మేత దొరుకుతుంది మనస్సుకు ఎలా?

సూర్యుణ్ణి చూచాము - సూర్యుడు, సూర్య కిరణములు, అందులోని వెలుగు, అందులోని వేడి, వీటి ద్వారా చూడబడే వస్తువులు, వస్తువులు చూచుటకు ఉపకరించే కన్నులు, కన్నులలోని ప్రాణశక్తి, నేను చూస్తున్నాను అని తెలిసే ఎరుక – ఇవన్నీ బాబానే అయితే నేను వేరు ఈ జగత్తు వేరు అనే భావనే అడ్డుగోడ. దాన్ని కూలదోయడం ఎలా బాబా! అదెలాగో నాకు నేర్పించకూడదా అని అడుగుతుండు.


అలాగే దోవన నడుస్తున్నాము. భూమి, దానిపై కనిపించే దుమ్ము, పేడ అన్నీ ఆయనే. ఈ శరీరం కూడా ఆయనే, శరీరం చుట్టు ఉన్న గాలి ఆయనే. శరీరాన్నినడిపించే ప్రాణశక్తి ఆయనే. నడుస్తున్నట్లు తెలుసుకొనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఎరుక గూడా ఆయనే. అంతా ఆయనే ఐనా నేను అనే పరిమిత భావమే అడ్డుగోడ. దీన్ని కూల ద్రోయ మన్నావే అది ఎలా బాబా అని అడుగు.

స్నానం చేస్తున్నాము - ఈ నీరు బాబానే, మనం నిలుచునేందుకు ఆధారమైన భూమి ఆయనే. ఆయనకు ఆయన చేతిని కదిలిస్తూ హాయిని ఇప్పిస్తూ హాయిని అనుభవించుచున్నట్లు తెలుసుకుంటున్న ఎరుక ఆయనే కానీ నేను అనే పరిమిత భావమే అడ్డుగోడ. దీనినీ కూలద్రోయడం ఎలా అని అడుగు.

ఇదే విధంగా అన్నం తినేటప్పుడు, నీళ్ళు త్రాగేటప్పుడు, పనిలేని విశ్రాంతి సమయాలలోను నీవు చూచే ప్రతి వస్తువు వంక నవ్యనూతనంగా చూడమంటారు మాస్టర్. నాకు అడ్డుగోడను కూలద్రోసే technique చేత గాకున్న ఇలా వ్రాయడం మాత్రం కొద్దిగా వచ్చు. అడ్డుగోడను ఎప్పుడు కూలద్రోయిస్తారో, అది శ్రీ స్వామివారి పని.

**శ్రద్ధతో - చదువు లేనప్పుడు మనసు విశ్రాంతి కోరినప్పుడు – ఎక్కడో ఆలోచించకుండా చూచిన ప్రతి వస్తువులోను విశ్లేషించి బాబాను చూస్తుంటే అది కూడా ధ్యానమే అవుతుంది**. ధ్యానమంటే కళ్ళు మూసుకొని కూర్చోవడమే కాదు.

ఆశీస్సులతో, పె. సుబ్బరామయ్య


*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సార్ సత్సంగం

To Dos for getting Trupti and Shanti (తృప్తి శాంతి రావటానికి చేయవలసినవి)

24 నిమిషాల 45 సెకండ్ల నుండి

వేణు గారు : మరిప్పుడు సత్య సాయిబాబా ఉన్నారు కదా సార్! మరి ఆయన కార్లలో తిరుగుతున్నారు కదా సార్!


సార్: కార్లలో తిరిగినా తినేది మాత్రము పడుకునేది మాత్రము అంత నిరాడంబరము గా పడుకుంటాడు. . భరద్వాజ మాస్టర్ చెప్పిన మాట అది. జొన్న రొట్టె తింటాడు, నేల మీదనే పడుకుంటాడు, నేల మీద గుడ్డ కూడా వేసుకోడు. ఆయన ఎవరిని సేవకులను బట్టి ఎలిసెట్ చేశాడో మనకు తెలియదు ఆయన చెప్పిన మాటలవి. అరే నువ్వు ఎప్పుడైనా చూసినావంట్రా ఆయన ఏం తింటాడో అని అడిగినాడు. వీళ్ళందరూ దొంగ ముండా కొడుకుకు అట్టంటివాడు ఇట్టాంటివాడు అని అనేవారు మీరు ఎప్పుడైనా ఆయనేం తింటారు చూశారా? ఆయన ఎక్కడ పడుకుంటాడో చూసారా? ఆయనకి ఆ సీటు వేశారు, కూర్చోమంటే కూర్చుంటారు. అప్పుడు చెప్పిన మాటలు. నన్ను అల్లాడిపిస్తారు. అన్నం తినను పన్నీరుతో స్నానం చేయకపోతే వీడు తెచ్చాడు పన్నీరు సీసా అది పోసుకొని స్నానం చేయాలి. చెయ్యకపోతే నేను ఒప్పుకోను, అన్నం తినను ఉపవాసం అందుకని అది


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పోసుకొని స్నానం చేసి రెండు చెంబులు మామూలుగా పోసుకొని స్నానం చేస్తే ఆ వాసన పోతుంది కావాలంటే సబ్బేసి కూడా రుద్దుకోవడం అని మాస్టర్ గారు చెప్పింది నన్ను కూడా అల్లాడిపిస్తారు రా. ఒక భరద్వాజ మాస్టారి భక్తుడు ఇంత ఇంత సపోటా పండ్లు తెచ్చి అక్కడ పెట్టినాడు. దేవుడి దగ్గరే ఉన్నాయి పటాల దగ్గర. ఈయన అన్నం తిని వస్తూనే ఒక సపోటా పండు తీసి ఉలిచి తింటున్నాడు నాకు ఆశ్చర్యమేసింది. నేనెప్పుడూ చూడలే ఆయన అలా సపోటా పండు తినటం. ఎప్పుడైనా సిగరెట్ తాగుతూ ఉంటాడు. మేము బిత్తర పోయి చూస్తున్నాము ఆయన తట్టు (వైపు). ఆయనకి మా మనసులో ఏం జరుగుతుందో అప్పుడే తెలుస్తోంది. సుబ్బరామయ్యా! ఇది నేను తినకపోతే వాడు మధ్యాహ్నం కి అన్నం తినడు, అందుకని తినాల్సి వస్తోందయ్యా. మా ముందే కదా తీసుకొచ్చి తీసుకొచ్చి పెట్టింది. అలా బాధ పెడతారు. బాధ పెట్టినప్పుడు తినాల్సి వస్తుంది. అట్లా చేస్తూ ఉంటే ఆయనకు ప్రీతి కలిగినప్పుడు ఆయన ఏమి చేయాలో అవి చేస్తూ ఉంటాడు. మనం ఉండే పొజిషన్లో తప్పనిసరిగా సాత్వికతను పెంచుకునే సత్సంగము, సద్గ్రంధ పఠనము, సద్గ్రంథ శ్రవణ, ఏ జీవికి సేవ చేస్తున్న అది భగవంతునికే చెందుతుంది అనే భావన ఇవి చేస్తూ ఉంటే ఏ రోజుకైనా పుణ్యం సమకూరుతుంది. పుణ్యం సమకూరినప్పుడు ఏమి చేయాలో అవి చేస్తుంది. అప్పుడు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

ఎనిమిది సంవత్సరాల వయసులో మాధవ దాసు ఇంట్లోంచి వెళ్లిపోతాడు. మనం వెళ్ళిపోతామా ఆయనకెందుకు అంటే పూర్వజన్మ పుణ్యం ఉంది. పుణ్యం లాట్ ఉన్నందువల్లే ఇంట్లోంచి వెళ్ళిపోయాడు. ఆయన ఎంత శక్తిమంతుడంటే నువ్వక్కడ కూర్చోవద్దు అన్నదానికి వాళ్లకి కళ్ళు పోతాయి. **ఇంకొకచోట** కులం చెప్పలేదని చెట్టుకి కట్టేస్తారు చిన్నపిల్లవాణ్ణి. చిన్న పిల్లవాడు అయ్యా! చిన్నపిల్లవాడిని కట్టేస్తే కళ్ళు పోవడమేమిటయ్యా అంటే ఇంతకుముందే మహాత్ముడు అయిపోయి ఉన్నాడు కానీ ప్రారబ్ధవశంతో ఆ ఎరుకల దానికి సేవ చేయాలని, గురువుకి సేవ చేయాలని ఆయన వచ్చినాడు. మనకి కూడా పుణ్యం పెరుగుతూ పోతే ఏ రోజుకైనా తృప్తి శాంతి ఆనందాలు రాకుండా ఉండవు. అవి కొరవ పడకుండా ఆయన (సద్గురువు) ఇస్తూనే ఉంటాడు మనం చేసే ప్రయత్నాన్ని బట్టి.

వేణు సార్: మరలా మీరు ఇంకొక మాట చెప్పారు సార్! మీరు ఇంతకుముందు చెప్పినట్లు ఏ మహనీయుని చరిత్ర చదివిన దాంట్లో ఇంపార్టెంట్ పాయింట్స్ వ్రాసుకోవాలి అని చెప్పారు


సుబ్బరామయ్య సార్: ఆ! ఆలా వ్రాసుకోవాలి. అలా వ్రాసుకోకుండా ఉంటే అసలు ఏమి చేయాలో తెలిస్తే కదా! నాకు చివటం అమ్మ చరిత్ర చదివినామైనా అదొక్కటే గుర్తు. చాలా పాయింట్లు ఉన్నాయి. కానీ ఈ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పాయింట్ హృదయానికి హత్తుకున్నది. నీకు రావడమైన వచ్చునా అంటుంది. మహనీయుల దగ్గరికి ఎలా రావాలి, ఎలా ఉండాలి, ఎలా పోవాలి అనేది భరద్వాజ మాస్టర్ గారు వివరిస్తారు. షిరిడికి పోయి వచ్చిన తర్వాత ఆ తన్మయత్వం కాపాడుకోవాలి. దీపం గాలిలోకి తీసుకెళ్లి అది ఆరిపోయింది నన్నేమి చేయమంటావు అని కాకుండా. (సశేషం)

## మహాత్ముల వాక్యాలు

ఒకసారి ఒక భక్తురాలు చివటం అమ్మతో ఇక్కడికి వస్తాం పోవడం తప్ప మాకు ఏముంది అంటే **"వత్తమమైన వచ్చిందంటే"** అన్నారమ్మ.

ప్రశ్న : **భగవాన్! మహాత్ముల సన్నిధిలో ఆత్మలబ్ధి సాధ్యమా?**

**రమణ మహర్షి :** మహాత్ముల సన్నిధిలో ఆత్మలబ్ధి అప్రయత్నంగా లభించడం కూడా జరుగుతుంది. మహాత్ముల సత్సంగ మహిమ అట్టిది. మహాత్ముల సాంగత్యం కలిగి ఉండటం వలన మనిషిలోని అజ్ఞానం క్రమంగా సన్నగిల్లి చివరికి తొలగిపోతుంది. అప్పుడు నిత్యమైన ఆత్మ సాక్షాత్కరిస్తుంది.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**